# ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి మరియు పోలీస్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేయాలని ఆమె తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా

మిగతా 2 లో..







# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 29 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 4




## తగ్గేదేలే అంటున్న...

2 లో

# ఇసుక మాఫియా

- ఆగని ఇసుక మాఫియా వ్యాపారం...!
- సీసీ రోడ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా
- మద్యం మత్తులో ట్రాక్టర్ డ్రైవర్లు
- అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నామంటున్న మాఫియా...?
- ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ..!

మండలంలో ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేదనే చెప్పొచ్చు. మొన్నటి వరకు ఇసుక కట్టడిని అడ్డుకట్ట వేసిన అధికారులకు ప్రస్తుతం కొనసాగుతున్న ఇసుక దందా కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలను భేఖాతర్ చేస్తూ తగ్గేదేలే అన్న చందంగా ఇసుక మాఫియా దందా మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా విరాజిల్లుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెప్పొచ్చు. ఇసుక మాఫియా నిర్వాహకులు సంబంధిత అధికారులకు మామూలు ఇస్తున్నామని ప్రచారం చేస్తున్నప్పటికీ ఇసుక దందా పట్ల చూస్తున్న తీరును చూస్తే నిజమనే దానికి బలం చేకూరుతుందనేది వాస్తవం. సహజంగా వాగులలో నుంచి ఇసుకను మాఫియా ఏ శాఖకు సంబంధం లేకుండా ఎవరి అనుమతి లేకుండా యథేచ్ఛగా ట్రాక్టర్లలో రవాణా చేస్తూ అందిన కాడికి దండుకుంటూన్నారనే విమర్శలు ఉన్నాయి.

■ టేకులపల్లి, ప్రజాజ్యోతి



- అక్రమ మనీ లాండరింగ్ పై చర్యలు తీసుకునేనా...!
- ఆమ్ బజార్ అడ్డాగా నడుస్తున్న చీకటి దందా..?
- అనుమతులు లేకున్నా యదేచ్ఛగా కొనసాగింపు....
- బంగారం తనఖానే ప్రధాన టార్గెట్...!
- ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొడుతున్న వైనం...?
- అడిగే వారు లేరనే ధీమానే కారణమా....!
- కానరాని అధికారుల పర్యవేక్షణ...?


## నిబంధనలు...

# జాన్తానై...!

2 లో

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

ప్రతి వ్యాపారానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఉండాలి. కానీ ఇల్లందులో మాత్రం మనీ లాండరింగ్ దందాకు అవన్నీ జాన్తానై అంటూ చీకటి వ్యాపారానికి తెరలేపారనే చెప్పొచ్చు. అడిగేవారు, అడ్డుకట్ట వేసే వారెవ్వరూ లేరనే ధీమాలో అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగి కొనసాగుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇల్లందు ఆమ్ బజార్ అడ్డాగా మనీ లాండరింగ్ దందా కొనసాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. ఇంతలా మనీ లాండరింగ్ దందా కొనసాగుతున్న సదరు మాఫియాపై సంబందిత అధికారులు కన్నెత్తి చూడకపోవటంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.



# ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికల అందించాలని ఆమె తెలిపారు. ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేయాలని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి నగదుకు ఆధారాలు చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,ఎన్నకల లైజన్ అధికారి సంజీవరావు ,మరియు ఎస్ ఎస్ టి టీములు, ఎఫ్ ఎస్ టి టీములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాలోత్ కవిత గెలుపు కోసం కృషి చేయాలి



**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ లు కోరారు. ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మానుకోట ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటి పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎంపీ అభ్యర్థి ప్రస్తుత ఎన్నికల టైంలో మాత్రమే బయటకు కనిపిస్తాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే కేసీఆర్ కష్టపడి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. ఆడపడుచులకు తులం బంగారం ఇస్తానని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారన్నారు. మహిళలకు ఫ్రీ బస్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సులలో రోజు ఆడపడుచులు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్న విషయం వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మర్చిపోయారని, రైతును మోసం చేస్తున్నాడని విమర్శించారు. మిషన్ భగీరథ వల్ల కొన్ని వేల కుటుంబాలకు తాగునీటిన అందిస్తున్న ఘనత ముమ్మాటికీ కేసీఆర్ దే అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఉద్యోగాలను నేనే ఇచ్చానని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. రైతులు, పేద ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్క పథకమేనా వారికి అందేలా, చేరెలా ప్రతిపక్ష హెూదాలో బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, మండల అధ్యక్షుడు వరప్రసాద్, కార్యదర్శి బోడాబాలు, నాయకులు బర్మావత్ శివ, లక్కినేని శ్యామ్, కిషన్, రామ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# "తగ్గేదేలే" అంటున్న ఇసుక మాఫియా...

**టేకులపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

పట్టపగలే టేకులపల్లి పోలీస్ స్టేషన్ ముందు నుండి ఇసుక ట్రాక్టర్లు సంచరిస్తున్నా కానీ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి. ఇసుక మాఫియా ప్రచారం చేస్తున్న మామూళ్ళ వ్యవహారం నిజమనేది నమ్మక తప్పడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ఇసుక ట్రాక్టర్ రోడ్డు ఎక్కాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొనేది.. కానీ ప్రస్తుతం దర్జాగా ఇష్టానుసారంగా సంచరించడంపై పళ్ళు అనుమానాలకు ఆజ్యం పోస్తుంది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుకకు సంబంధించిన అనుమతి తీసుకున్నాక మాత్రమే రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి అవన్నీ మాకెందుకు అన్న తీరుతో సమయపాలన లేకుండా ఇసుకను యదేచ్ఛగా రవాణా చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను విస్మరించి స్థానిక అధికారులను మచ్చిక చేసుకుని ఇసుక దందాను కొనసాగిస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇసుక దందాకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేనియెడల భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడే పరిస్థితి లేకపోలేదు.

# నిబంధనలు జాన్తానై...!

**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

గత కొన్ని ఏళ్ల క్రితం తీసుకున్నా అనుమతులను సాకుగా చూపెడుతూ కాలం చెల్లిన కానీ మనీ లాండరింగ్ దందా యథేచ్ఛగా కొనసాగించడం జరుగుతుందనే విమర్శలు ఉన్నాయి. ఇల్లందులో ప్రధానంగా ఆమ్ బజార్ కేంద్రంగా కొనసాగుతున్న మనీ లాండరింగ్ చీకటి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం కష్టమేనన్న అనుమానాలు వస్తున్నాయి. పైగా మనీ లాండరింగ్ మాఫియా తమకు గతంలోనే అనుమతులు ఉన్నాయని ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప వారు చేసేది అక్రమ వ్యాపారం అని తెలిసినా కానీ ఈ దందాను మాత్రం వదిలివేయడం లేదని తెలుస్తుంది. ఈ దందా నిర్వాహకులకు బంగారమే ప్రధాన టార్గెట్ అని చెప్పొచ్చు. చేతిలో నగదు ఉంటే చాలు మనీ లాండరింగ్ దందాకు శ్రీకారం చుట్టడం జరుగుతుందనే పక్కసమాచారం. ఏదో ప్రభుత్వ నిబంధన మేరకు ఒకరు అనుమతి తీసుకుంటే ఆ వ్యక్తి వద్దనే సదరు బాధితుల బంగారాన్ని తనఖా పెట్టి డబ్బులు ఇప్పిస్తామని చెప్పి కావాల్సిన నగదుకు కొంత తక్కువే ఇస్తున్నట్లు సమాచారం. పైగా బంగారం తనఖా సమయంలో ప్రతి నెల క్రమం తప్పకుండా వడ్డీ చెల్లించాలని లేనియెడల మీ ఇష్టమైన షరతులు పెడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. అవసరం కావడంతో సదరు మనీ లాండరింగ్ నిర్వాహకుల షరతులకు అంగీకరించడం జరుగుతుంది. అంతేకాకుండా మనీ లాండరింగ్ దందా నిర్వాకులు తనఖా పెట్టుకున్న బంగారాన్ని రహస్యంగా బ్యాంకు లాకర్లు, ఇంటిలో రహస్య ప్రదేశాలలో నిల్వ చేస్తున్నట్లు పక్కా సమాచారం. వీరిలో చాలామంది చీకటి దందాకు సంబంధించి కనీసం ఐటి సైతం చెల్లించకపోవడం విశేషం. ఇంతలా మనీ లాండరింగ్ దందా కొనసాగుతుంటే అధికారులు తనిఖీలు చేయకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పనమవుతున్నాయి. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని చీకటి దందా కొనసాగిస్తున్న వారిని సంబంధిత అదికారులు గుర్తించి ఆకస్మికంగా తనిఖీలు చేస్తే మరొన్నో అసలు నిజాలు బహిర్గతం కావడం వాస్తవం.

## కేసీఆర్ రోడ్ షో కు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**



మే 1 వరకు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షోకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరూ కావాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ మే 1న మహబూబాబాద్ కేసిఆర్ రోడ్ షో ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ , మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఇప్పటికే ప్రజలలో మార్పు మొదలైందని, ప్రజలు ఏ విధంగా అయితే మార్పు కోరుకున్నారో తిరిగి వారి తప్పును వారు తెలుసుకొని మరల మార్పును కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, టిబిజీకేఎస్ నాయకులు రంగనాథ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరిచూరి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలిత శారద, సిలివేరి అనిత, నాయకులు, పివి కృష్ణారావు, ఎండి. జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, యలమందల వాసు, నారపాక వసంత్ రావు, చాంద్ పాషా, ఎస్.కె సర్దార్,లలిత్ పాసి, గడ్డి శీను, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, లక్క ఉపేందర్, సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఘాజి, ఇల్లందు మండల నాయకులు నీలం రాజశేఖర్, మాజీ సర్పంచ్ ముక్తి కృష్ణ, మూడు హనుమాన్, మంకిడి కృష్ణ, బానోతు రమేష్, భూక్య నందు, వంగుడోత్ మల్సూర్, భూక్య హుస్సేన్, తాండ్ర నాగరాజు, జాన్ బాబు, పూదూరి లక్ష్మీనారాయణ, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కొక్కు సరిత, గంద్రాతి చంద్రావతి నారాయణమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 30న కొత్తగూడెంలో జరగనున్న రోడ్ షో కు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నందున పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకు లు ఎంటెక్ మహేందర్ కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబుబాబాద్, ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్దులు మాలోత్ కవిత, నామా నాగేశ్వరరావును అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించా లని కోరారు. తెలంగాణ ప్రజలకు కేసిఆర్ నాయకత్వం, గులాబీ జెండానే శ్రీరామా రక్షా అని ప్రజలంతా కేసిఆర్ నాయకత్వాన్ని వదులుకోవద్దని, వారి నాయకత్వంలోనే తెలంగాణలోని అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్న సంగతి గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విమర్శిస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధుందా..


### వంద రోజుల్లోపై 6 హామీల్లో 5 నెరవేర్చాం

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

### కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే 6 హామీలలో 5 హామీలు నెరవేర్చమని, విమర్శిస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధుందా అని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ సెంటర్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 48 గంటలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని అమలు చేశామని, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన తరువాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 65వేల కోట్ల అప్పును చూపించగా, పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పుచేసి ఖజానాను ఖాళీ చేసిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే.. అందరికీ సంక్షేమ ఫలాలు అందాలంటే హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. తాను ఖమ్మం జిల్లాలోనే జన్మించారని స్థానికతపై మాట్లాడే అర్హత ప్రతిపక్షాలకు లేదన్నారు తమ కుటుంబం త్యాగాల కుటుంబమని గుర్తించి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మువ్వా విజయ్ బాబు బేబీ స్వర్ణకుమారి జూపల్లి రమేష్ సిపిఐ నాయకులు సలీం, సిపిఎం నాయకులు కొక్కిరపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రచార రథాలను ప్రారంభించిన తెల్లం వెంకట్రావు - పొదెం వీరయ్య



**భద్రాచలం, 28 ఏప్రిల్, ప్రజా జ్యోతి:**

భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని అభ్యర్థిస్తూ ప్రచార రథాలను ప్రారంభించిన టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎస్సీ సెల్ భద్రాద్రి జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్. పొదెం వీరయ్య గారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గుర్తు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని మనందరి ప్రియ తమ నాయకుడు యువనేత రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే లక్ష్యం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముందుకొచ్చి పార్టీ గెలుపుకై తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడ బాల వెంకటేశ్వర్లు,టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్,బసవరాజు,శ్రీను, వరుణ్,అరుణ్, సాంబశివరావు,డిపో రమేష్,శ్రీకాంత్,ఆనిత్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సరిత,జయ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న అల్లాడి పాల్ రాజ్




**భద్రాచలం, 28 ఏప్రిల్, ప్రజా జ్యోతి:**

కొంతకాలం క్రితం కొత్త మార్కెట్ ఏరియాలో యాక్సిడెంట్ కారణం చేత రెండు కాళ్లు విరిగిన కొప్పుల తిరుపతమ్మకు మానవత దృక్పథంతో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ నిరుపేద బాధ్యత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు ఇచ్చి తన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. గత కొంతకాలంగా అనేక ప్రజా సేవలో ఉంటూ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు బాధ్యతగా ఆదుకుంటూ మానవ సేవలో ఎందరో మహనీయులు ఆదర్శంగా ఉంటున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ దళిత ప్రజా సంఘం అల్లాడి జయరాజు దళిత మహానాడు పొట్టి రవి ప్రజా సంక్షేమ సంఘం హరీష్ పడిశిరి శ్రీనివాసరావు గారు వాడిసే నాగరాజు గారు తెల్లం రాణి గారు కూసిని శ్యాం సుందర్ గారు బార్ల రామకృష్ణ గారు కుసిని కార్తీక్ గారు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయుడు గుడి నిర్మాణానికి స్థలం కేటాయిస్తా: ఎమ్మెల్యే





**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి, మార్కండేయుడి ఆలయ నిర్మాణం కొరకు స్థలం కేటాయిస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ మాట్లా డుతూ ఇల్లందు పట్టణంలో సుమారు 1500 గడప ఉన్న పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవమైన మార్కండే యుడి ఆలయ నిర్మాణం కొరకు 400 గజాల స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలి కులస్తులం దరూ కలిసిమెలిసి ఉండాలని, పద్మశాలి కులంలో ఉన్న పేదవారిని ఆదుకోవాలని సూచించారు. అనం తరం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గత ఎన్నికలలో కోరం కనకయ్యకు పద్మశాలి కుల సంఘం తరఫున పూర్తిగా మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించిన పద్మశాలి కులస్తులందరికీ ధన్యవా దాలు తెలిపారు. రాబోయే రోజుల్లో పద్మశాలీల ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘ వ్యవస్థాపకుడు ఎలగందుల నారాయణ, పద్మశాలి కులస్థులు దోమల శేఖరయ్య, మామిడి రమాకాంతం, సిరిమల్లె రమేష్, చిలువేరు రమేష్, రాచర్ల నరసయ్య, గౌరవ సలహాదారులు ఊరుకొండ ధనంజయ, జిల్లా నాయకులు చెన్నూరి కృష్ణ, చెన్నూరి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బండారి వెంకన్న, బండారి శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దోమల మహేష్, ఉపాధ్యక్షులు సిరిమల్లె రాజు, సిరిమల్లె నాగరాజు, పరిష రాధాకృష్ణ, కమిటీ సభ్యులు జోగు సతీష్, కర్నాటి వెంకటరాజు, గోచికొండ సంజీవరావు, గోచికొండ ఈశ్వర రావు, రాహుల్ నేత, కుల సంఘం నాయకులు ఆడెపు సతీష్, రాయినర్సు, వంగర శంకర్, ఉమా, బైరి సుధాకర్, రామ్మూర్తి, పంతకాని రమేష్, రాధాకృష్ణ, మహిళా సంఘం నాయకులు గోచికొండ శ్రీదేవి, సిరిమల్లె పల్లవి, జడల విజయ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సామల రాధ, పేరాల విశాలక్ష్మీ, కర్నాటి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయండి

### పగడాల సతీష్‌రెడ్డి



**పినపాక, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఏప్రిల్ 30వ తేదిన మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి కోరారు. ఆదివారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సాయంత్రం 6 గంటలకు బస్సుయాత్ర జరుగుతుందని దానిని పినపాక మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువకులు, మహిళలు, కార్మికులతో పాటు అన్ని రంగాల ప్రజలు పాల్గొని బస్సుయాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవానీ శంకర్, పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, సీనియర్ నాయకులు రాయల బాబు, చింతపాటి సత్యం, బత్తుల వెంకటరెడ్డి, షేక్ జాంగీర్, పొనుగోటి కామేష్, కొండేరు రాము, ముక్కు నాసర్ రెడ్డి, గాండ్ల అశోక్, కంది సుధాకర్ రెడ్డి, కంది వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముకుందం కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుడు కుమ్మరికుంట్ల ముకుందం గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ముకుందం కుటుంబానికి రూ. 33 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టిపిఎం డబ్ల్యూయు ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ తోటి కార్మికుడు మృతి చెందడంతో వారి కుటుంబానికి చేయూత అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ల ఈశ్వర్, మహమ్మద్ ఫయాజ్, గుడివాడ రాజేష్, దుర్గం మహేష్, సంపత్, కృష్ణ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**భద్రాచలం, 28 ఏప్రిల్, ప్రజాజ్యోతి:**



జిల్లా ఎస్పీ మరియు భద్రాచలం ఏ ఎస్ పి ల ఉత్తర్వుల మేరకు, భద్రాచలం, కూనవరం చెక్ పోస్ట్ వద్ద విజయలక్ష్మి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది తమ విధుల్లో భాగంగా భద్రాచలం టౌన్ కూనవరం చెక్ పోస్ట్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా నెల్లూరు కు చెందిన 1) సాంబయ్యపాలెం శ్యామ్, 2. యాకసిరి జగదీష్ కుమార్ అను వ్యక్తులు బైక్ పైన గంజాయితో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకుని అతని యొక్క లగేజ్ బ్యాగును తనికీ చేయగా, దాని యందు గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగింది. వారి ఇద్దరు నెల్లూరుకు చెందిన వారు. జల్సాలకు అలవాటు పడి డబ్బులు సులువుగా సంపాదించాలని సీలేరు నుండి సుమారు 10 కిలోల 500 గ్రామ్స్ గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకుని, బైక్, సెల్ ఫోన్ తో పాటుగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని ,పట్టుబడిన వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపిన పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి.. యువత మత్తు పదార్థాలకు అలవాటయ్యి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరిన భద్రాచలం పట్టణ పోలీసులు.

# ఆలయాల్లో భక్తుల సందడి

## గుబ్బల మంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి:**

మండలంలోని పలు అమ్మవారి ఆలయాలు ఆదివారం భక్తులతో పోటెత్తాయి వేదాంతపురం అటవీ ప్రాంతంలోని గంగానమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండారు గుంపు గ్రామశివారులో కొలువుతీరిన సమ్మక్క సారలమ్మ, వినాయకపురం లోనే చిలకలగండి ముత్యాలమ్మతల్లి, మహిమాన్వితమైన గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



# మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి




**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

కేంద్రంలో మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం 138వ మే డే దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గం 138 ఏళ్ల క్రితం 8 గంటల పనిదినంతో పాటు హక్కులు, సౌకర్యాలను సాధించుకుందన్నారు. నేడు ప్రపంచ కార్మిక వర్గం అనుభవిస్తున్న 8గంటల పనిని రద్దుచేసి 12 గంటల పని దేశంలో మోడీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అనేక పోరాటాలతో సాధించి అనుభవిస్తున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత కార్మిక వర్గం 1927లోనే సంఘం పెట్టుకునే హక్కును సాధించుకుందని తెలిపారు. కనీస వేతనాలు చట్టం, బోనస్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, వేతనాల చెల్లింపు చట్టం, కాంట్రాక్టు వర్కర్స్ రెగ్యులరైజేషన్ చట్టం లాంటి చట్టాలను సాధించుకున్నారని పేర్కొన్నారు. మోడి విధానాలు నేడు కార్మిక వర్గ మనుగడకు ముప్పు తలపెట్టే విధంగా ఉన్నాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దదించేందుకు, 8 గంటల పని దినాన్ని కాపాడుకునేందుకు, హక్కులను రక్షించుకునేందుకు ఈ మేడే సందర్భంగా ప్రతిన బునాలని పిలుపునిచ్చారు. మే 1న ప్రపంచవ్యాప్తంగా కార్మిక దినోత్సవ%శీ% సందర్భంగా ప్రదర్శన, కార్యక్రమాలలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. రాసుద్దీన్, జివిల్బికేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బయ్యా వరప్రసాద్, యూనియన్ నాయకులు రావూరి ఉమామహేశ్వ రావు, సాయి, మహేందర్, సాంబ తదితరులు పాల్గొన్నారు.


# సరిహద్దులో... సరి...బేసి రాజకీయం

## తమ్ముళ్లకు కొత్త తలనొప్పి

## అటుపక్క బీజేపీ.... ఇటుపక్క కాంగ్రెస్ కు మద్దతు

## వైరి వర్గాలకు అండగా తెలుగు తమ్ముళ్లు

## విశ్లేషకులనే ఆశ్చర్యపరుస్తున్న విచిత్ర రాజకీయం






**అశ్వారావుపేట, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

సహజంగా రాజకీయాల్లో ఒక్కో ఎన్నికల్లో ఒక్కో పార్టీకి కొమ్ముకాసే బలపరిచే పార్టీలను మనం గతంలో చాలా చూశాం... ఉదాహరణకు 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో తెదేపా, జనసేన ,బిజెపి ఎవరికి వారి విడివిడిగానే పోటీ చేశారు. నేడు మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి అధికార పార్టీపై పోటీకి నిలబడ్డాయి. అలానే 2018వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, తదనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, తెలుగుదేశం కలిసి పోటీ చేయగా అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేశాయి. 2023వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ అధికారికంగా మద్దతు ఇవ్వగా తెలుగుదేశం పార్టీ అనధికారికంగా మద్దతు ప్రకటించింది. అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీ ఒంటరిగానే పోటీలో నిలిచింది. కానీ నేడు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అశ్వారావుపేట నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లకు కొత్త తలనొప్పి వచ్చి పడింది ఒకే పార్టీ జాతీయస్థాయిలో పోటీపడుతున్న వైరి వర్గాలైన భాజపా ...కాంగ్రెస్ పార్టీలకు రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా మద్దతు ఇవ్వడం ఈ ప్రాంత తమ్ముళ్లకు ఇబ్బందిగా మారింది.

**తెలంగాణలో కాంగ్రెస్.. ఆంధ్రప్రదేశ్ లో భాజపా**

ఆంధ్ర ప్రదేశ్ లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారం లోకి రాకుండా నివారించేందుకు జనసేన, భాజపా తో కలిసి తెలుగుదేశం పార్టీ ఎన్నికల రణరంగంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీను నిలువరించేందుకు ఇక్కడ ప్రస్తుత అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి తెలుగుదేశం నాయకులు అనధికారికంగా మద్దతు ప్రకటిస్తు న్నారు.. ఒకే పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో వైరుధ్యమైన భావాలు కలిగిన రెండు జాతీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం ఆశ్చర్యమే బిజెపి... కాంగ్రెస్ రెండు జాతీయ స్థాయిలో విభిన్న భావాలు కలిగిన పార్టీలు అటువంటి పార్టీలకు ఒకే పార్టీ మద్దతు ఇవ్వడం కలిసి పోటీ చేయటం ప్రజల్లో విస్మయాన్ని కలిగిస్తుంది.

**ఈ ప్రాంత తమ్ముళ్లకు కొత్త తలనొప్పి**


భౌగోళికంగా అశ్వారావుపేట నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో చిట్టచివరి ప్రాంతం కావడంతో వ్యాపార వ్యవహారాలలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన అనేక కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయి. అలానే ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల ప్రజలు వ్యవసాయ వ్యాపార నిమిత్తం అశ్వారావుపేట నియోజకవర్గంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. వీరికి ఇక్కడ ఉన్నవారికి... అక్కడ అక్కడ ఉన్నవారికి ఇక్కడ ఓటు హక్కు కలిగి ఉన్నారు... ఇంతవరకు బాగానే ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు ఓటు వేయమనే తమ్ముళ్లు ఆంధ్రాలో భాజాపాకు ఓటు వేయాల్సిన పరిస్థితి వస్తుంది. అక్కడ బిజెపికి ఓటు వేయమని చెప్పు తమ్ముళ్లకు తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చేటప్పటికి కాంగ్రెస్ కు ఓటు వేయాల్సిన పరిస్థితి దాపురిస్తుంది... ఎవరికి ఎవరు ఎక్కడ ఓటేయాలో సందిగ్ధం లో పాపం తెలుగుతమ్ముళ్లు కొట్టుమిట్టాడుతున్నారు... ఏది ఏమైనా వీరి కష్టం మాత్రం అంతా కాదు.

# ఇల్లందు అసెంబ్లీ కోఆర్డినేటర్ గా పగడాల మంజుల



**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

వైరా నియోజక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ యంపిపి పగడాల మంజులను యంపి ఎన్నికల ఇల్లందు నియోజకవర్గ కో- ఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు ఆదివారం టిపిసిసి లేఖ విడుదల చేసింది. గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరురాలిగా పార్టీ సేవకార్యక్రమాలు పనిచేస్తున్నారు. తరతరాలుగా సేవలందిస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబం నుంచి వచ్చిన మంజుల ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. గత బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు చేసి, గత సంవత్సరం రేవంత్ రెడ్డి పాదయాత్ర సభలు వైరా, ఇల్లందులో సక్సెస్ కావడంలో కీలక భూమిక పోషించారు. పగడాల మంజుల నియామకం పట్ల పట్టణ అధ్యక్షుడు డానియల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగళి నరేష్, వడియాల చిట్టిబాబు, సుదర్శన్ కోరిలు హర్షం వ్యక్తం చేశారు.



Mobile: 9000333666

TELANGANA PRADESH CONGRESS COMMITTEE

Gandhi Bhavan, Nampally, Hyderabad-500001. Phone: 040-24602484, Fax: 040-24602383

B. MAHESH KUMAR GOUD M.L.C.
Working President

| S.No. | Assembly Constituency | Constituency Coordinator | Mobile No. |
|---|---|---|---|
| 111 | Yellandu (ST) | Shri Vennam Srikanth Reddy<br>Smt. Pagadala Manjula | 9490401111<br>9866048644 |
| 112 | Khammam | Shri Nukala Naresh Reddy | 9849615777 |
| 113 | Palair | Shri Maraboina Raghunath Yadav | 8125353535 |
| 114 | Madhira (SC) | Shri Rapolu Jayaprakash | 9441119698 |
| 115 | Wyra (ST) | Shri Ramreddy Gopal Reddy<br>Shri Borra Rajasekhar | 9908339006<br>7396588999 |
| 116 | Sathupalli (SC) | Shri Saripalli Nagabhushan Reddy | 7993997369 |
| 117 | Kothagudem | Shri Tulluri Brahmaiah | 9348199999 |
| 118 | Aswaraopeta (ST) | Shri M. Shyamsundar Reddy | 9908533385 |
| 119 | Bhadrachalam (ST) | Shri Thotakura Ravishankar<br>Shri Nallapu Durga Prasad<br>Shri Nunna Ramakrishna | 9502903456<br>9640494949<br>7801023456 |

B. Mahesh Kumar Goud, MLC
Working President (I/c. Org.)

# 16 టైర్ల లారీలను తెస్తే అడ్డుకుంటాం



**ఇల్లందు, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**

కే ఓ సి నుంచిఇల్లందు సి హెచ్ పి కి అతి తక్కువ రేటు టెండర్ పొందిన కాంట్రాక్టర్ 16 టైర్ల లారీల ద్వారా బొగ్గు రవాణా చేస్తే అడ్డుకుంటామని యూనియన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు హెచ్చరించారు. ఆదివారం టిప్పర్, లారీ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క కాంట్రాక్టర్ కోసం స్థానికంగా 14 టైర్ లారీలపై ఆధారపడి ఉన్న 10 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అగ్రహం వ్యక్తం చేశారు. లారీలు, డ్రైవర్లు, క్లీనర్లు, మెకానికులు, సంబంధిత వర్కర్లను రోడ్డున పడతారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 16 టైర్ల లారీలు వస్తే, మాకు చావే శరణమని అంటున్నారని పేర్కొన్నారు. స్థానిక లారీలను యూనియన్ ను నిర్వీర్యం చేసే కాంట్రాక్టర్ కు సింగరేణి అధికారులు టెండర్లు ఇవ్వవద్దని కోరారు. ఈ సమావేశంలో వెంకట్, సురేష్, నరేష్, మోహన్, హక్కు, రామారావు, వీరన్న, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.